
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
సోమవారం 4 మార్చ్ 2024


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

# నిండు జీవితానికి... రెండు చుక్కల పోలియో

## మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మాత్యులు దామోదర రాజనర్సింహ, ఆదివారం సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట ఏరియా ఆసుపత్రిలో జ్యోతి ప్రజ్వలన చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి, చిన్న పిల్లలకు చుక్కల మందు వేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఇప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు.పోలియో డ్రాప్స్ వేసేందుకు మొబైల్ టీంలు ట్రాన్సిట్ పాయింట్లలో చుక్కల మందు పంపిణీ జరుగుతుందని తెలిపారు.

వివరాలు 2లో

## పోలియో రహిత... రాష్ట్రంగా తెలంగాణ

: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ



వివరాలు 2లో

## అధునాతన సౌకర్యాలతో... మున్సిపల్ కార్యాలయం

- 10 కోట్ల రూపాయలతో భవన నిర్మాణం
- అతి త్వరలో ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న సమున్నత లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా ప్రతి మున్సిపల్ పరిధిలో ఆధునిక సౌకర్యాలతో మున్సిపల్ కార్యాలయం భవనాలు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించడం జరిగిందని, అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి తో కలిసి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# కలుషితం... ప్రాణాలకు ముప్పు






- పరిశ్రమ వ్యర్థ జలాలతో బీడుగా మారిన పంట పొలాలు
- చిన్న బిన్నమవుతున్న ప్రజలు
- న్యాయం జరిగే వరకు పోరాడుతాం : అశోక్

వివరాలు 8లో

## పోలియో చుక్కలు వేయిద్దాం... పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

: ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ కేంద్రంలో పోలియో కార్యక్రమంలో ఆదివారం పాల్గొని పోలియో రెండు చుక్కలు ప్రతి ఒక్క చిన్నారికి వేయించండి అని తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవ రెడ్డి

వివరాలు 2లో

## గంజాయి సేవించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోరాదు

- తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ప్రతిరోజు గమనించాలి.
- యువత మేలుకో భవిష్యత్తు ఏలుకో.
- గంజాయి ఇతర మాదకద్రవ్యాలను రూపుమాపడంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి.
- గంజాయి, మత్తుపదార్థాల రహిత జిల్లాగా మార్చడానికి సహకరించాలి.

### సిపి అనూరాధ

వివరాలు 4లో

సూర్య

సోమవారం 4 మార్చ్ 2024

# నిండు జీవితానికి... రెండు చుక్కల పోలియో



మొదటిపేజీ తరువాయి...

గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. బస్టాండ్ లో, రైల్వే స్టేషన్లో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలను వేయాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు.అనంతరం, ఎంఆర్ఎఫ్ సంస్థ తన సి ఎస్ అర్ ఫండ్స్ నుండి అందించిన 3 అంబులెన్స్ లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ జెడి సుధీర, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యాధికారి గాయత్రి, డి ఐ ఓ శశాంక్, డి సి హెచ్ సంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య,ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్, ఎంఆర్ఎఫ్ ప్రతి నిధులు బివియన్ పాటిల్, షిబు శ్యామ్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలియో రహిత... రాష్ట్రంగా తెలంగాణ

: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ

మొదటిపేజీ తరువాయి...

అందోల్ మేజర్ న్యూస్ : పోలియో రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దామని, చిన్నారులు పోలియో భారీన పడకుండా తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 0?5 ఏళ్లలోపు 40 లక్షల మంది చిన్నారులు ఉన్నారని, వీరందరికి పోలియో చుక్కలను వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం జోగిపేటలోని ప్రభుత్వాసుపత్రిలో మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించడంలో చిన్నారుల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని, నేటీ నుంచి ఆశ, అంగన్‌వాడీ, ఎఎన్ఎంలు ఇంటింటికి వేళ్లి చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తారన్నారు. 0?5 సంవత్సరాల వయస్సున్న ప్రతి ఒక్క చిన్నారులకు తప్పకుండా పోలీయో చుక్కలను వేయించాలని మంత్రి ఆదేశించారు. ఆరు గ్యారంటీల్లో నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసామని మంత్త్రి అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్యశ్రీ పదిలక్షలకు పెంపు, గృహజ్యోతి, పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కూడా ప్రారంబించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఆర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీదేవి, చైల్డ్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ సుధీర, డీసీహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ శ్రీనాథ్, చైల్డ్,హెల్త్ రాష్ట్ర అధికారి భాసుకిరణ్, డబ్ల్యూహెచ్ఓ సందీప్‌పాటిల్, డీఐఓ శశాంక్ దేశ్‌పాండే, యునిసెఫ్ కన్సల్టెంట్ రవినాయుడు, ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీధర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేశ్, ఆర్‌డీవో పాండు, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు చిట్టిబాబు,సురేందర్‌గౌడ్, డాకూరి శంకర్, రంగ సురేష్, హరికృష్ణగౌడ్, రేఖా ప్రవీణ్‌గౌడ్, దుర్గేష్, కే.నాగరాజు, చందర్ నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ పద్మనాభరెడ్డి, సొసైటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వెస్ చైర్మన్ హన్మాండ్లు, మాజీ ఎంపీటీసీ డీజీ వెంకటేశం, సీడీసీ మాజీ డైరెక్టర్ ఎం.జగన్మోహన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

జిల్లా లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ (పల్స్ పోలియో) ఎ.రాంబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో మంత్రి దామోదర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులను మంత్రి అభినందించారు. జోగిపేట పట్టణంలోని గృహ జ్యోతి లబ్దిదారులకు ఉచిత విద్యుత్ పంపిణీకి సంబంధించి జీరో బిల్లును అందజేశారు. లబ్దిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### అంబులెన్స్ ను ప్రారంభించిన మంత్రి:

సదాశివపేట పరిధిలోని ఎంఆర్ఎఫ్ కంపెనీ వారు జోగిపేట ప్రభుత్వాసుప్రతికి అందజేసిన అంబులేన్సు వాహనాన్ని మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. అత్యవసర సమయాల్లో అంబులేన్స్ సేవలను వినియోగించుకొవాలని, రోగులకు అంబులేన్స్‌ను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. అంబులేన్స్‌ను అందజేసిన ఎంఆర్ఎఫ్ యజమాన్యాన్ని మంత్రి అభినందించారు.

## జిల్లా లో వందశాతం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయాలి

జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాజర్షి





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గల పల్స్ పోలియో బూత్ లో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్ , తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం క్రింద ఈ పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టినట్లు మొత్తం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు మన జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 75,000 మంది

5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో టీకాలు వేసేందుకు నెల రోజుల నుండి జిల్లా, మండల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాలు నిర్వహించి జిల్లాలో గల 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 157 సబ్ హెల్త్ సెంటర్స్ పరిధిలో 457 ప్రత్యేక టీకా కేంద్రాలు ఏర్పాటు చేశామని ,అలాగే 46 రూట్లలో 20 మొబైల్ టీమ్స్ , ట్రాన్సిట్ పాయింట్స్ 20 ఏర్పాటు చేశామని చెప్పారు.ప్రతి టీకా కేంద్రంలో వైద్య ఆరోగ్య మరియు , శిశు సంక్షేమశాఖకు సంబంధించిన నలుగురు సిబ్బంది ద్వారా టీకాలు వేస్తున్నామని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనుల్లో ఉన్న కుటుంబాల పిల్లల కోసం ప్రత్యేక టీకా కేంద్రాలను ఏర్పాటు చేశామని, గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లో మున్సిపల్ అధికారుల సహకారంతో పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రచారం నిర్వహించామని, దేశ స్థాయిలో ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మూలంగా గత పది సంవత్సరాలుగా దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదని, చెప్పారు చిన్నప్పుడు మనం పోలియో టీకా వేసుకోవడం మూలంగానే ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నామని ఇదే విధమైన భవిష్యత్తును మన పిల్లలకు అందించాలని అన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. రేపు ,ఎల్లుండిఆరోగ్య సీబంది ఇంటింటికి తిరిగి తప్పిపోయిన పిల్లలను గుర్తించి పోలియో వాక్సిన్ వేయడము జరుగుతుందన్నారు.హైరిస్క్ ఏరియాలలో ప్రతేకా బూత్ ద్వారా వాక్సిన్ వేయబడుతుంది

జరుగుతుందన్నారు.పోలియో టీకాలు అందించిన వెంటనే పిల్లలకు మార్కింగ్ చేస్తారని ఇలా చేయడం వల్ల ప్రతి ఒక్క పిల్లలు పోలియో టీకాలు వేసుకున్నారా లేదా అనేదాన్ని గుర్తించవచ్చు అని చెప్పారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, శ్రీ శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖ సమన్వయంతోఈ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో డి ఐ ఓ మాధురి మెడికల్ ఆఫీసర్ రఘువరన్ సంబంధిత మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియోపై విజయం సాధించండి ఇది బిడ్డ అంగ వైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం 5 సం.లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించండి మార్చి3-2024న పోలియోను అంతం చేయడానికి మనమంతా కృషి చేద్దాం అని సూచనలు చేసి తన సొంత మనుమరాలు అయినా అద్విక రెడ్డి కి పోలియో చుక్కలు వేసి ప్రారంభం చేసిన ఎమ్మెల్యే డా పట్లోళ్ళ.సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్ లు మండల నాయకులు కార్యకర్తలు పోలియో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కొన్ని ఇండ్లకు కరెంటు సబ్సిడీ రావడంలేదని ప్రజలు ఆందోళన



కొల్చారం, సూర్య మేజర్ న్యూస్, మండల పరిధిలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలో కొన్ని గృహాలకు కరెంట్ కనెక్షన్ సబ్సిడీ రావడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఎన్నికల అప్పుడు ప్రతి హామీని నెరవేరుస్తామని ఆమె ఇచ్చి ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారన్నారు, ఇప్పటికైనా పై అధికారులు వినియోగదారులకు వారి సమస్యల గురించి తెలుసుకొని వాటి విద్యుత్ కరెంటు సబ్సిడీ ఎందుకు రావడం లేదో వారికి వివరించి చెబితే కానీ అర్థం కాదు అందుకు మండల స్థాయి అధికారులు విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి 21 గ్రామ పంచాయతీ లో అందరికీ న్యాయం చేకూరేలా చేయాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,

## చిన్న పిల్లలకు పోలియో చుక్కలు



కంగ్టి మేజర్ న్యూస్ : రెండు చుక్కలు పోలియో వ్యాధి నుండి రక్షణకు ఆదివారం కంగ్టి మండలం లోని అన్ని గ్రామాల పంచాయతీ, పాఠశాల, అంగన్వాడీ, బస్ స్టేషన్ ల వద్ద పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేసి 0-5సంవత్సరం ల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగమణి తెలిపారు ఆయా గ్రామ లలోని పిల్లల సంఖ్య సుమారు 6567కు 6375 మంది చిన్న పిల్లలు పోలియో చుక్కలు వినియోగించుకోవడంతో 97శాతం పోలియో చుక్కలు వేసుకున్నారని తెలిపారు. మిగిలిన పిల్లకు తప్పకుండ రేపటి రోజు ఖచ్చితంగా వేసుకోవలని గ్రామస్తు లకు ఆమె తెలిపారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందించిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం ప్రాంతంలో పొట్ట కోసం ఇతర రాష్ట్రం నుంచి వచ్చి జీవిస్తున్న లక్ష్మీ నగర్ కు చెందిన అభిమన్యు( 25 )యాసిడ్ తాగి చనిపోవడం జరిగింది.ఆ కుటుంబ సభ్యులు బీహార్లో ఉండటంవల్ల ఇక్కడ కాలనీ వాసులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి అన్నా ఇక్కడ, ఒక వ్యక్తి చనిపోయాడు వాళ్ల కుటుంబ సభ్యులు ఊర్లో ఉన్నారు ఏదైనా సహాయం చేయమని కోరారు. వెంటనే స్పందించి కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన సొంత డబ్బుతో కుటుంబ సభ్యుడిగా దగ్గరుండి అంత్యక్రియలు జరిపించారు.కాలనీవాసులు మాట్లాడుతూ నిజంగా మాకు దేవుడి రూపంగా మీరు కనిపిస్తున్నారు అన్నా పేదవాడు చనిపోయాడనీ చెప్పగానే వచ్చి మాకు అండగా ఉండి సాహాయపడి ఒక కుటుంబ సభ్యుడిగా ఆదుకున్నారు మీ మేలు ఎప్పుడు మర్చిపోలేము అని కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆనంద్ కృష్ణారెడ్డి ఏ కులానికి సంబంధించిన వాడు కాదు నిరుపేద వాళ్లకు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ ఆనంద్ కృష్ణారెడ్డి ఉంటాడు నేనెప్పుడూ మీకు ఏ కష్టం ఉన్న ఏ రాత్రి అయినా మీ కోసం సేవ చేస్తూనే ఉంటాను అని అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ రవీందర్ గౌడ్,జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ వైద్య సిబ్బందితో కలిసి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఎంపీపీ మాట్లాడుతూ పుట్టిన పసి పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని చిన్న పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉండడానికి పల్స్ పోలియో చుక్కలు ఉపయోగపడతాయని అన్నారు. జిన్నారం మండల కేంద్రంలో ఉన్న వివిధ గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో గ్రామ పంచాయతీలలో పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని మండల కేంద్రంలో ఉన్న చిన్నారులకు వారి తల్లిదండ్రులతో కలిసి వచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలిపారు. అలాగే జిన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యురాలు కోమలి. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, కాంగ్రెస్ నాయకులు పల్నాటి భాస్కర్,బాల్ రాజ్,శివతేజ, నరేష్ చారి, రొయ్యపల్లి రవి, ఎర్రవల్లి ప్రవీణ్. బాల్ రెడ్డి, కోరబోయిన పోశయ్య,ఎరవలి బాలు, కోరబోయిన దుర్గయ్య సాయిలు అశోక్ స్వామి భాస్కర్ సాయి రెడ్డి శివ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన.

### ఎస్సై పరశురాములు



మిరుదొడ్డి / మేజర్ న్యూస్ : మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై పరశురాములు అన్నారు. మండల కేంద్రములోని కస్తూరిబా బాలికల విద్యాలయం లో ఆదివారం రోజున మహిళల రక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని తెలిపారు. విద్యతో దేశ అభివృద్ధి సాధ్యమని విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నారని చెప్పారు. సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ దయ్యాలు భూతాలు మంత్రాలు బూటకమని. సైన్స్ ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని. విద్యార్థి దశలోని ఉన్నత చదువులతో మీతల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతి పై కిరోసిన్ తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజంగా తీర్చి దిద్దాలి

### ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బొమ్మ యాదగిరి తెలిపారు. చిన్నారి నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు .ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. పల్స్ పోలియో చుక్కలు వేయించకపోతే చిన్నారులకు భవిష్యత్తులో అంగవైకల్యం సోకే అవకాశం ఉన్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో బస్టాండ్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మూడు రోజులపాటు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్యాదరి మదు,శేకర్,అక్బర్,రాకేష్,వంశీ,మనోజ్, నర్సింలు ఏ ఎన్ ఎం సిబ్బంది తో పాటు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

### : నాలుగో వార్డ్ కౌన్సిలర్ వి.నిహారిక రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పోలియో రహిత సమాజమే లక్ష్యమని నాలుగో వార్డ్ కౌన్సిలర్ వి.నిహారిక-వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్ అంగన్వాడీ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియో చుక్కల కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలానీ తల్లిదండ్రులకు సూచించారు.నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమన్నారు. అంగవైకల్య నిర్మూలనకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో వి.ప్రత్యూష రెడ్డి ,అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, కాలనీ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన : వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలు పోలియో బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా 2 పోలియో చుక్కలు వేయించాలని కోరడం జరిగింది.నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు సంజీవనీలా పనిచేస్తాయని పోలియో రహిత సమాజాన్ని కలిసికట్టుగా నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. చిన్నారులకు పోలియో చుక్కలు ఆయన వేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైద్యశాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నిండు జీవితానికి రెండు చుక్కలు వేయాలి

## ఎంపిటిసి సుతారి నర్సింలు



మిరుదొడ్డి , మేజర్ న్యూస్ : నిండు జీవితానికి రెండు చుక్కల పల్స్ పోలియోను వేసుకోవాలని ఎంపిటిసి సుతారి నర్సింలు అన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం నుండి ఐదేళ్ల లోపు బాల బాలికలకు తప్పనిసరిగా తల్లిదండ్రులు పల్స్ పోలియో వేయించాలని అన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

## : వార్డ్ కౌన్సిలర్ శైలజ



జిన్నారం మేజర్ న్యూస్:పోలియో రహిత సమాజమే లక్ష్యమని వార్డ్ కౌన్సిలర్ శైలజ అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ద్వాక్రా కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియో చుక్కల కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలానీ తల్లిదండ్రులకు సూచించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమన్నారు. అంగవైకల్య నిర్మూలనకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ చంద్రకళ, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, కాలనీ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలతో అంగవైకల్యానికి దూరం చేయండి



రామయంపేట మేజర్ న్యూస్: ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు సకాలంలో పోలియో చుక్కలు వేసి అంగవైకల్యానికి దూరం చేయాలని ఎంపీటీసీ లహరిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మారుతి అన్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రములోని స్థానిక కచేరు, గ్రామ పంచాయితీ వద్ద ఆదివారం అమే చేతుల మీదుగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతు ప్రతి ఐదు సంవత్సరాల లోపు పిల్లల్ని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యన్ని దూరం చేయాలని తెలిపారు, అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న రెండు చుక్కల మందు పసిపిల్లల నిండు జీవితాన్ని కాపాడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏం ఎల్ హెచ్ పీ సంధ్య, పట్టణ అధ్యక్షులు నసీరొద్దిన్, ఎం ఎస్ ఎస్ ఓ మండల నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, ఏఎన్ఏంలు బాలమని, అనురాధ ఆశావర్కర్లు అనిత, లక్ష్మి, బాలమాని, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోరాదు

- తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ప్రతిరోజు గమనించాలి.
- యువత మేలుకో భవిష్యత్తు ఏలుకో.
- గంజాయి ఇతర మాదకద్రవ్యాలను రూపుమాపడంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి.
- గంజాయి, మత్తుపదార్థాల రహిత జిల్లాగా మార్చడానికి సహకరించాలి.

## సిపి అనూరాధ

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గంజాయి , ఇతర మత్తు పదార్థాల నియంత్రణ, వాటి నివారణకు అందరు సహకరించాలని సిపి అనూరాధ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీలో దూసుకుపోతున్న సమాజంలో గంజాయి సరఫరా.విక్రయాలు చేసే నేరస్తులు కూడా కొత్త మార్గాలు అన్వేషిస్తున్నారనీ అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో వెలుగు చూస్తున్న గంజాయి చాక్లెట్ల కలకలం అని అన్నారు. ఆకు, సిగరెట్లు, పొడి, లిక్విడ్ రూపంలో గంజాయి రవాణా, అమ్మకాలు చేసే మాఫియా? దానిని ఇప్పుడు చాక్లెట్ల రూపంలోకి కూడా మార్చి చిన్న పిల్లలను సైతం గంజాయికి బానిసలుగా మార్చుతోందని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారిన కొంతమంది యువత బలహీనతను ఆసరగా తీసుకుని గంజాయి మాఫియా రెచ్చిపోతుందని ఇంతకు ముందు వరకు గంజాయి, డ్రగ్స్ ప్రస్తుతం మారుమూల ప్రదేశాలలో చిన్న చిన్న ఊళ్ళకూ కూడా పాకుతుండడతో? అది కూడా చిన్న పిల్లలు తినే చాక్లెట్ల రూపంలో అమ్ముతుండడం మనకు విదితమే అని గంజాయి చాక్లెట్లు ఇంతలా విస్తరించడం, అలాగే పిల్లలకి చాక్లెట్లు అనగానే ఇష్టంగానే తింటారని..వారికి అసలు గంజాయి అంటే ఏంటో కూడా తెలియదని చెప్పారు. పిల్లలు,విద్యార్థుల అమాయకత్వం లక్ష్యంగా స్కూళ్ళ దగ్గర ఉండే పాన్ షాపుల్లో దందాను యధేచ్ఛగా నిర్వహిస్తున్నారని అన్నారు.దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా మత్తు పదార్థాలు సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వాటిని విద్యార్థులు, యువతకు దూరం చేయాలనే లక్ష్యంగా జిల్లా పోలీసు వారు పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య , ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తారని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనీ అన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరుల పై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయనీ తెలిపారు.గంజాయి కి బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారనీ అన్నారు.తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్ లు ఇప్పిస్తూ మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారనీ చెప్పారు.గంజాయి వాడే వారి మానసిక ప్రభావాలు మరింత స్పష్టంగా మరియు తీవ్రంగా మారతాయనీ, ఆందోళన, నిరాశ, మానసిక స్థితిలో విపరీతమైన మార్పులు, మతిస్థిమితం మరియు మానసిక స్థితి వంటివి ఉంటాయన్నారు. గంజాయి వాడే వారి కళ్ళు ఎర్రబడటం, నోరు పొడిబారడం మరియు మగతగా ఉండటం, జ్ఞాపకశక్తి తగ్గడం, బలహీనమైన శరీరాకృతి, హృదయ స్పందన రేటు పెరగడం మరియు తీవ్రమైన వికారం మరియు వాంతులు ఉంటాయన్నారు. యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయనీ సూచించారు. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలనీ, తమ పిల్లలు కాలేజీలకు వెళ్తున్నారా లేదా, ఎవరితో తిరుగుతున్నారు, ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలనీ అన్నారు. పిల్లల ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని తల్లిదండ్రులు సకాలం లో గుర్తించి పిల్లల భవిష్యత్తును దేశ భవిష్యత్తును కాపాడాలని అన్నారు. ఈ విషయం గురించి ప్రజల్లో మెరుగైన చైతన్యం కొరకు పోలీసు కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అభివృద్ధికి అవరోధంగా మత్తు పదార్థాలు లేకుండా చేయ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కావున ప్రతి వ్యక్తి మాదకద్రవ్యాలకు సంబందించి ఎటువంటి సమాచారం ఉన్న తమ వంతు భాధ్యతగా వెంటనే మెదక్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు

8712667446, 8712667447

# గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల జీరో బిల్లు

## – హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



రామయంపేట మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల జీరో బిల్లులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ గణేష్ అన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలో ఆయన పర్యటించి వినియోగదారులకు జీరో బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత ఉండి విద్యుత్ సంబంధించిన జీరో బిల్లులు రానివారు ఆందోళన చెందవద్దని, విద్యుత్ జీరో బిల్లుకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ప్రజా పాలన దరఖాస్తు నంబరు జత చేసి ఎంపీడీవో కార్యాలయంలో గృహ జ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ వినియోగదారులకు సూచించారు. అలాగే మండల వ్యాప్తంగా 7617 మంది విద్యుత్ కనెక్షన్లు కలిగి ఉన్నారని వాటిలో 5500 మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. మిగిలిన 2197 మంది విద్యుత్ వినియోగదారులు తప్పనిసరిగా గృహ జ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం
ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 24 గంటల్లోనే రెండు పథకాలను అమలు చేసిందని, ఈసారి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల జీరో బిల్లులను అమలు చేసిందని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి మాట నిలబెట్టుకుంటాదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఎం ఎస్ ఎస్ ఓ మండల నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మండల నాయకులు జిట్టి మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, జీడి భూమగౌడ్ తోపాటు తదితరులు ఉన్నారు.

# వివాహ వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ. చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజికవర్గంలోని నాగల్గిద్దా మండల్ గూడూరు గ్రామానికి చెందిన వెంకట్ సాగర్ గారి కూతురి వివాహ వేడుకల్లో ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రామ్ చందర్ లక్ష్మణ్ నాయక్ శివకుమార్ దావీద్ పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# తూ(ప్రాన్‌లో పోలియో పై నిరంతర విజయం

తూ(ప్రాన్, మేజర్ న్యూస్ : పుట్టిన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు ఐదెళ్ళ లోపు వయస్సు గల (ప్రతి చిన్నారి పిల్లలను పోలియో రహిత సమాజంగా మార్చడానికి జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మం(త్రిత్వ శాఖ, నేషనల్ హెల్త్ మిషన్ అధ్వర్యంలో పోలియో చుక్కలు మోతాదు లో ఇచ్చి వారికి రక్షణ కల్పించడం కోసం రెండు చుక్కల పోలియో మందు తూ(ప్రాన్ పట్టణంలో మొత్తం 7 సెంటర్ల లో దాదాపు మూడు వేల మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు ఈ కార్య(క్రమంలో పళ్ళ డాక్టర్ శ్రీమతి పద్మకుమారి, హెల్త్ విజయ, అంగన్వాడి కార్యకర్త ఇందిరా, అసిస్టెంట్ దుర్గారెడ్డి, ఏ.ఎన్.ఎం శ్యామల, ఏ.డబ్ల్యు.టి అంగన్ వాడి కార్యకర్త శ్రీమతి శ్రీలత , పాల్గొన్నారు.



# మల్కాపూర్ (గ్రామంలో 40 3వ స్వచ్ఛభారత్

తూ(ప్రాన్ మేజర్ న్యూస్ : పారిశుధ్య నిర్వాణలో జాతీయ అవార్డును సొంతం చేసుకున్న మల్కాపూర్ ఆదర్శ (గ్రామంలో స్వచ్ఛభారత్ కార్య(క్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. (గ్రామస్తుల ఐక్యత, అధికారుల సహకారంతో (ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్య(క్రమం 403 వారాలకు చేరుకుంది.

403వ వారం స్వచ్ఛభారత్ కార్య(క్రమాన్ని ఆరో వార్డులో చేపట్టారు. సిసి రోడ్ పై ఉన్న చెత్తాచెదారాన్ని చీపుర్లతో ఊడ్చి శు(భపరచారు. (గ్రామ జ్యోతి కార్య(క్రమంలో అప్పటి కలెక్టర్ రోనాల్డ్ రోస్ (గ్రామాన్ని దత్తత తీసుకొని (గ్రామస్తుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించి స్వచ్ఛభారత్ వైపు మళ్ళించారు. అప్పటినుండి ఇప్పటివరకు (గ్రామంలో (ప్రతి ఆదివారం రెండు గంటల పాటు (శ్రమదానం చేసి (గ్రామాన్ని పరిశు(భ్రంగా ఉంచుతూ ఇతర (గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నామని మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు.



## ఖ(బస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులకు భూమి పూజ చేసిన జెడ్పిటిసి

కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ కిష్టాపూర్ (గ్రామంలో ఐదు లక్షల రూపాయలు జెడ్పి కోఆప్షన్ నిధులతో ఆదివారం కా(బస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులను (ప్రారంభించిన కల్హేర్ జెడ్పిటిసి జిల్లా కోఆప్షన్ ఆలీ ఈ కార్య(క్రమంలోమాజీ సర్పంచ్ కృష్టారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ హనుమాన్లు సాయ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ సాయిలు కుర్చీదు సర్వార్ ముఖిద్ విట్టల్ జైపాల్ రెడ్డి భూపతి (గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పోలియో రహిత సమాజమే లక్ష్యం బొల్లారం పురపాలక సంఘం చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:పోలియో రహిత సమాజమే లక్ష్యమని బొల్లారం పురపాలక సంఘం చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద పల్స్ పోలియో కార్య(క్రమంలో పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియో చుక్కల కార్య(క్రమంలో పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలనీ తల్లిదం(డులకు సూచించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమన్నారు. అంగవైకల్య నిర్మూలనకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్య(క్రమంలో బొల్లారం పురపాలక సంఘం వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్స్ చం(ద్రకళ, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, కాలనీ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



## నూతన జీవన్ కల్యాణ మండపం (ప్రారంభోత్సవ కార్య(క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నా రా య ం ణా ఖే డ్ ని యో జ క వ ర్గ ం నా రా య ం ణా ఖే డ్ మ ు న్సి పా లి టీ కేం(ద్రంలో గాండ్ల జీవన్ నూతనంగా నిర్మించిన జీవన్ కల్యాణ మండపని ఆదివారం ఎమ్మెల్యే డా క్ట ర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి పాల్గొని పూజలు చేసి (ప్రారంభించి జీవన్ కి అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే సంజీవరెడ్డికి శాలువా పూలతో సన్మానించిన జీవన్ ఈ కా ర్య (క మ ం లో ఎమ్మెల్యే కుమారుడు అనురాగ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ ఎంపీపీ కుమారుడు రమేష్ చౌహాన్ మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తాయారు అలి శంకర్ ముదిరాజ్ కౌన్సిలర్ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చుక్కల మందుకు చక్కని స్పందన



ఝరాసంగం,మేజర్ న్యూస్: పల్స్ పోలియో చుక్కలు వేసే కార్య(క్రమానికి ఝరాసంగం మండలంలో చక్కని స్పందన లభించింది. ఆదివారం మండలంలో ఊరు వాడల్లో పోలింగ్ కేం(ద్రాలు ఏర్పాటు చేసి చిన్నారులకు చుక్కల మందు వేశారు. మండలంలో 34 (గ్రామాలు ఉండగా 39 పల్స్ పోలియో కేం(ద్రాలు,ఒక మొబైల్ టీమును,రెండు (ట్రాన్సిస్టులు ఏర్పాటు చేసి పిల్లలకు చుక్కల మందు పంపిణీ చేశారు. ఉదయం మొదలుకొని సాయం(త్రం 6 గంటల వరకు వైద్య సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పోలియో చుక్కలు వేశారు. మండలంలో మొత్తం 0-5 సంవత్సరాల వయసుగల మూడు వేలకు పైగా చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు స్థానిక డాక్టర్ రమ్య వివరించారు.

## నూతన జీవన్ కల్యాణ మండపం (ప్రారంభోత్సవ కార్య(క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మున్సిపాలిటీ కేం(ద్రంలో గాండ్ల జీవన్ నూతనంగా నిర్మించిన జీవన్ కల్యాణ మండపని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి పాల్గొని పూజలు చేసి (ప్రారంభించి జీవన్ కి అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే సంజీవరెడ్డికి శాలువా పూలతో సన్మానించిన జీవన్ ఈ కార్య(క్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ ఎంపీపీ కుమారుడు రమేష్ చౌహాన్ మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తాయారు అలి శంకర్ ముదిరాజ్ కౌన్సిలర్ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల ముప్పునుంచి విముక్తికోసం విద్యార్థులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి),హైదరాబాద్ సిటీ కమీషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డిల సంయుక్త ఆద్వర్యంలో ఆదివారం బంజారహిల్స్‌లోని ఐ.సి.సి.సి. సెంటర్‌లో సిటీ పోలీస్,కె.జి.ఎస్.ఎస్. హెచ్.సి.ఎస్.సి.,యాంటీ నార్కోటిక్స్ ఫోరం జాయింట్ సెక్రెటరి శ్రీకాంత్‌ల సమక్షంలో పాఠశాలల యాజమాన్యాలనుంచి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యాంటీ నార్కోటిక్స్ గ్రూప్స్ జాయింట్ డైరెక్టర్ కె.జి.ఎస్.ఎస్. శ్రీకాంత్,విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి బుర్రా వేంకటేశం,కమీషనర్ దేవసేనా,రాష్ట్ర డి.జి.పి. సందీప్ శాండిల్యా,హెచ్.సి.ఎస్.సి. సలహాదారులు భరణి ఆరోల్‌లు పాల్గొని కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి,ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ కమీషనరేట్‌కు సంబంధించిన పోలీస్ కమీషనర్లు కె. శ్రీనివాస్‌రెడ్డి,అవినాష్ మహంతి, తరుణ్ జోషిల సమక్షంలో ప్రత్యేకంగా విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగం ముప్పుపై ప్రత్యేకంగా విద్యార్థులకు తగిన అవగాహన కల్పించారు. విద్యార్థులకు తగినంత జీవన నైపుణ్యాలతో శిక్షణ ఇవ్వడం గురించి ముఖ్య అతిథులు ప్రసంగించారు. మాదక ద్రవ్యాల వ్యసనాలు,జీవితంలోని ఇతర సవాళ్ళను ఏదుర్కొనడమేగాక వాటిని అభివృద్ధి చేయడానికి ఏకైన మార్గం బాగా ఉండాలని విద్యార్థులకు ముఖ్య అతిథులు సూచించారు. లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్ మాన్యువల్ ఆలోచనాత్మకం గురించి నార్కోటిక్ జాయింట్ సెక్రెటరి కె.జి.ఎస్.ఎస్. శ్రీకాంత్ సంయుక్తంగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేయ్యికిపైగా పాఠశాలలనుంచి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,పాఠశాలల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

# కాసాల రామస్వామి లక్ష్మీదేవి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్

**- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**





సికింద్రాబాద్ మేజర్ న్యూస్; క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మోండా డివిజన్ ఆదయ్య నగర్ గ్రౌండ్ లో కాసాల రామస్వామి లక్ష్మీదేవి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఒకరోజు వాలీబాల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా చేసుకొని రాష్ట్ర, జాతీయ, ఉన్నత స్థాయి పోటీలకు హాజరయ్యే విధంగా అర్హత సాధించాలని చెప్పారు. ఈ పోటీలలో బాయ్స్ 4, గర్ల్స్ టీమ్ లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఆదయ్య నగర్ వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దినేష్ ఆనంద్, సెక్రెటరీ విజయానంద్, మల్లేష్, భీమ్ రావ్, త్రిభువన్ తదితరులు పాల్గొన్నారు.

## కురుక్షేత్రం ధామంలో శ్రీమద్ భగవద్గీత (జ్ఞాన్)అన్నదాన సమితి భవన భూమి పూజను నిర్వహించిన తాడూరి విశ్వేశ్వర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహర్యానా రాష్ట్రంలోగల కురుక్షేత్రం మోక్ష ధామంలో రెండువేలకుపైగా గజాల విస్తీర్ణంలో అధునీక హంగులతో శ్రీమద్ భగవద్గీత అన్నదాన సమితి భవన నిర్మాణ ంకోసం శ్రీగీతా భవన్ ఆచార్యులు,అదనపు సెక్రెటరి, భవన నిర్వాహకులు తాడూరి విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ భూమి పూజ కార్యక్రమంలో తాడూరి విశ్వేశ్వర్ దంపతులుకల్సి నిర్వహించారు. సుమారు కోటిన్నర వ్యయంతో అధునీక హంగులతో నిత్యా అన్నదాన భవనంతోపాటు అక్కడ నివసించేందుకు ప్రత్యేకంగా గదులుకూడ నిర్మిస్తున్నట్లు,ఈనెల 12వ తేదిన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తాడూరి విశ్వేశ్వర్ "మేజర్‌న్యూస్"కు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని,అందుకు ఫోన్ నెం.9290444203 అనే నెంబర్‌ను సంప్రదించాలని తాడూరి విశ్వేశ్వర్ కోరారు.

# ఎంపీ అనిల్‌కు సత్కారం..



రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన అనిల్ కుమార్ యాదవ్ ను ముషీరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సత్కరించాయి;ముషీరాబాద్ మేజర్ న్యూస్

## డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో మృతి చెందిన కుటుంబాలకు రూ.15లక్షల ఆర్థిక సహాయం అందజేత

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃజియాగూడ పురానాపూల్ బైపాస్ రోడ్డులో సివరేజీ పైప్‌లైన్ మ్యాన్‌హాల్ నిర్మాణ పనులు చేపడుతుండగా ప్రమాదవశాత్తుగా విష వాయువులు, గ్యాస్‌తో ఊపిరి ఆడకపోవడంతో ముగ్గురు కూలీలు మృతి చెందిన నేపథ్యంలో మృతులు హనుమంత్,శ్రీనివాస్,వెంకటరాములు మ్యాన్‌హోల్‌లో దుర్మరణం పొందడం ఎంతో బాధకరమైన సంఘటన అని, తనవంతు బాధ్యతగా మృతుల కుటుంబీలకు ఒక్కొక్కరికి రూ.15లక్షల ఆర్థిక సహాయానిన మృతుల కుటుంబాల భార్యలకు అందజేయడం జరిగిందని అయ్యప్ప ఇన్‌ఫ్రాస్టక్చర్స్ ప్రతినిధి శంకర్‌గౌడ్ తెలిపారు. తమ కంపెనీ ప్రతినిధులు అందరు స్పందించి, చనిపోయిన వారికి ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, మృత దేహాలను ప్రత్యేక అంబులెన్స్‌లో వారి స్వగ్రామాలకు తరలివెళ్ళించేందుకు తగిన ఆర్థిక సహాయంను అందించారని ఆయన చెప్పారు. భవిష్యత్తులో వారి కుటుంబాలకు తమ కంపెనీ అండగా నిలుస్తుందన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ డివిజన్ లోని ఇస్సామీయా బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ ,సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజతో కలిసి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు చిన్నారులకు ఈ సందర్భంగా కార్పొరేటర్ పోలియో చుక్కలను వేశారు. సమాజం నుండి పోలియో వ్యాధిని పార్రదోలడం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీష్మ ఓం ప్రకాష్, ఆరోగ్య సిబ్బంది, బిజెపి కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు: రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : రెండు చుక్కలు వేయించండి పోలియో పై విజయం సాధించండి అని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం యూసఫ్ గూడా చెక్ పోస్ట్ వద్ద గవర్నమెంట్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పోలియోచుక్కల కేంద్రాన్ని ఆయన సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కునే ఏకైక మార్గమని పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోరహిత సమాజాన్ని సృూష్టిద్దాం..అని ఈసందర్భముగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు: పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : రెండు చుక్కలు వేయించండి పోలియో పై విజయం సాధించండి అని బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ లో శ్రీ వివేకానంద నగర్ కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన పోలియోచుక్కల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కునే ఏకైక మార్గమని పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోరహిత సమాజాన్ని సృూష్టిద్దాం..అని ఈసందర్భముగా ఆయన అన్నారు.

## పుట్టా రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఏపీ డీప్యూటీ సీఎం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇటీవల అనా రోగ్యం తో మృూతి చెం దిన ప్రముఖ స్వతంత్ర సమరయోధులు అమ రయ్య శెట్టి కోడలు, ప్రముఖ గాంధీయవాది పుట్టా రామలింగస్వామి సతీమణి, ప్రముఖ సోషల్ వర్కర్ పుట్టా రామకృూష్ణ తల్లి పుట్టా వీరలక్ష్మి(90) 12వ రోజు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం బి.ముత్యాలనాయుడు ఆదివారం రామకృూష్ణ స్వగృూహం కి హాజరై నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీరలక్ష్మి చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం రామకృూష్ణ తో పాటు ఆయన సోదరులు పుట్టా గంగయ్య, అమరయ్య గుప్తా, శ్రీనివాస్ రావు, నానాజీ లతో మాట్లాడి ఓదార్చారు. పెద్ద కుటుంబం, ఆనాటి ఉమ్మడి కుటుంబాల గురించి డిప్యూటీ సీఎం బి.ముత్యాలనాయుడు మాట్లాడారు. కార్యక్రమం లో స్థానిక ఎంపీపీలు రాజారాం, పెదబాబు, కళావతి, బి.శ్రీనివాస్, కే.శ్రీధర్, వరాహాలు తదతర స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిషత్ యువ కవయిత్రుల అధ్యయన శిబిరానికి విశేష స్పందన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలుగు సాహిత్య వికాసానికి కొత్త తరాన్ని తయారు చేయాలన్న సంకల్పంతో తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న కార్యక్రమాల పరంపరలో ఆదివారం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యువ కవయిత్రుల సమ్మేళనానికి విశేషమైన స్పందన లభించింది. వివిధ ప్రాంతాలకు చెందిన డిగ్రీ స్థాయి విద్యార్థినులు 80 మందికి పైగా హాజరై కవిత్వ రచనలో మెలకువలు అధ్యయనం చేశారు. వచన కవిత్వం రాయడానికి నియమాలు ఏమీ లేకపోయినా వస్తు వైవిధ్యం, శిల్ప నవ్యత ఉండాలని, పాఠకులకు ఆసక్తి కలిగించే శీర్షిక తో ప్రారంభించి కవితను కడదాకా చదివించే విధంగా మంచి ఎత్తుగడ, నిర్వహణ దక్షత, ఆకట్టుకునే ముగింపు కవితకు చాలా అవసరమని వక్తలు అన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షో పన్యాసం చేస్తూ మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, దేవులపల్లి రామానుజరావు, డాక్టర్ సి.నారాయణరెడ్డి వంటి మహనీయులు నడిపిన నిలిపిన సారస్వత పరిషత్తు తెలంగాణ భాషా సంస్కృతుల పరిరక్షణకు నిరంతర కృషి కొనసాగిస్తున్నదని తెలిపారు. సూర్యచంద్రుల్లా అన్నీ రోజూ అందరికీ కనిపించేవే అయినా దర్శించడంలో, దర్శింప చేయడంలో కవి కొత్తదనాన్ని చూపాలని అన్నారు.ప్రముఖ కవి డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ప్రధానోపన్యాసం చేస్తూ మనిషి తనను తాను సంస్కరించుకొని, కవిగా ఇతరులను సంస్కరించడానికి రాసేదే కవిత్వం అని తెలిపారు. కవిత్వం హృదయ ప్రక్షాళన ప్రక్రియ అని చెప్పారు. కవిత్వం రాయడం ఎంత సులభమో అంత కష్టమని, ఒక మంచి కవిత రాయటం వెనుక ఎంతో ఊహా శక్తి, సృజన శక్తి ఉండాలని తెలిపారు. ఏ ఇతివృత్తాన్ని ఎందుకున్నా శీర్షిక నుంచి ముగింపు వరకు అపూర్వంగా, నవనవంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసాచార్య మాట్లాడుతూ చూడటం, వినడం కవిత్వానికి రెండు కళ్ళలాంటివన్నారు. మొదటిది చూడడం, రెండవది చూసిందాన్ని వినడం, విన్నదాన్ని మననం చేసుకోవడం కవికి ముఖ్యంగా ఉండవలసిన లక్షణాలని అన్నారు. మన చుట్టూ ఉన్న సౌందర్యాన్ని, బాధను చూసి, విని కవిత్వం లోకి తీసుకురావాలని వివరించారు. పలు కవితలను సోదాహరణంగా విశ్లేషించారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ ఇటీవల నిర్వహించిన రచయితల సమ్మేళనంలో 200 మంది యువ కవయిత్రులు, రచయితలు పాల్గొన్నారని, దానికి కొనసాగింపుగా కవిత్వ అధ్యయన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.ప్రముఖ కవయిత్రి ,సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దాసోజు పద్మావతి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు పరిషత్తు కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రముఖ బాలసాహిత్యవేత్త గరిపెల్లి అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దాం : కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈకార్యక్రమంలో వైద్యురాలు సుష్మ, అంగన్‌వాడి సిబ్బంది, ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీదల బస్తీ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్. సీతారాం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: విశ్వశాంతి యువజన సంఘం, శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం నూతన కమిటీకి 3వ తేదీ ఆదివారం బస్తీ చరిత్రలో మొదటిసారి నిర్వహించిన ఎన్నికలలో నందారం సీతారాం విజయం సాధించారు. మొత్తం 346 ఓట్లు పోలు కాగా సీతారాం కు 144, వీ.ఆర్. ప్రసాద్ రావుకు 110, కె.ఏ. విద్యాసాగర్ కు 88 ఓట్లు పోలయ్యాయి. ఉత్కంఠగా సాగిన పోరులో సీతారం విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు జీ.ఎం. మల్లేష్, రాజమౌళి, ఆంజనేయులు, సత్యనారాయణ, గోవింద్ కాకా, శ్రీధర్, శ్రీకాంత్, నరేందర్, శేషగిరి రావు (చిట్టి) తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేసిన బీజేపీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వెంకటగిరి గణేశ్ మండపం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫ్‌నగర్‌లోని బస్తీ దవాఖానాలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బి.ఆర్.ఎస్. నేత విద్యాసాగర్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః

ఆసిఫ్‌నగర్‌లోని బస్తీ దవాఖానాలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమంను పురస్కరించుకుని బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం సీనియర్ నేత ఎం. విద్యాసాగర్ ప్రత్యేకంగా చిన్నారులకు పోలియో చుక్కల మందును వేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ సంఘం డా. సందీప్,నర్సులు,ఆయలు,ఆశా వర్కర్ల్ల,ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ విగ్రహా విష్కరణలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే రాజా సింగ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలం కంకల్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణలో భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే రాజా సింగ్ కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేఘమాల ప్రభాకర్ గుప్త, మల్లేష్, చైర్మన్ సతీష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ బూనేటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నర్సింహా, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అనిల్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ పటేల్, రవీందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ బస్తి దవాఖానలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అద్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు పాల్గొన్నారు.



ఫతే నగర్ డివిజన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో భాగంగా భగత్ సింగ్ పార్కులో చిన్నారులకు పోలియో చుక్కలను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వేశారు.

## లంగర్‌హౌజ్‌లో ప్రక్కన చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు శోభ పాండే



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః లంగర్‌హౌజ్‌లోని బస్తీ దవాఖానాలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం సీనియర్ నాయకురాలు శోభ పాండే పలువురు పార్టీ నాయకురాళ్ళతో కలిసి ప్రత్యేకంగా చిన్నారులకు పోలియో చుక్కల మందును వేశారు. ఈ కార్యక్రమంలో నర్సులు,ఆయలు,ఆశా వర్కర్లు,ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

# కలుషితం... ప్రాణాలకు ముప్పు

పరిశ్రమ వ్యర్థ జలాలతో బీడుగా మారిన పంట పొలాలు

చిన్న బిన్నమవుతున్న ప్రజలు

న్యాయం జరిగే వరకు పోరాడుతాం : అశోక్





జహీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రజలను పట్టి పీడిస్తున్న కాలుష్యం... పిరమిల్ ఫార్మ లిమిటెడ్ కెమికల్ పరిశ్రమ వదిలే వ్యర్థ పదార్థాలు భూగర్భంలో కలుషితం కావడంతో దిగ్వాల్ గ్రామంతో పాటు కవేలి, మద్రి, రాయిపల్లి (డి) గ్రామ శివారులో కెమికల్ కలుషితం కావడంతో వ్యవసాయం పంట భూములు బీడుగా మారుతున్నాయి. భూగర్భంలో కెమికల్ కలుషితం కావడంతో తాగు నీటి ఎద్దడితో దిగ్వాల్ గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారు. గుండె, కాలేయం, కిడ్నీ, షుగర్, బిపి వంటి తదితర వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు కొంత ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.పిరమిల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమతో దిగ్వాల్ గ్రామస్తులు బ్రతుకులు చిన్న బిన్నమవుతున్నారని, దిగ్వాల్ గ్రామస్తులు జి. అశోక్ అన్నారు. కెమికల్ కలుషితం కావడంతో గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిన ఆర్థిక సహాయం అందడం లేదు. పరిశ్రమ ఏరియాలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఉన్న బావులు, గొట్టపు బావుల్లో కెమికల్ కలుషితం కావడంతో పంటలు పండక బీడు భూములుగా మారుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. నీరు తాగడం వలన పశువులు కూడ రోగాల భారీన పడిన సంఘటనలు ఉన్నాయి. పిరమిల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమలో మరో ప్లాన్టేషన్ నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రభుత్వాధికారులు చూసి చూడనట్లు ఉంటూ, పరిశ్రమ యాజమాన్యం ఇచ్చే మామూళ్ళకు పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు తొత్తులుగా మారి అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం అడుతున్నారని, అధికారులు మాత్రం ఏమాత్రం సంబంధం లేకుండా కాలుష్యం, వ్యర్థ జలాలు వదిలే పరిశ్రమలపై చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తారని మండిపడ్డారు. పత్రిక ప్రకటనల్లో వచ్చిన సందర్భాల్లోసందర్భాల్లో ఉన్నాయని, కాని అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఎది ఏమైన ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం, అందజేయాలని కోరారు. పరిశ్రమ వ్యర్థ జలాలు వెంటనే నిలిపి వేయాలని, పరిశ్రమ లోపల మరో ప్లాన్ టేషన్ నిర్మాణాన్ని వెంటనే ప్రభుత్వం అధికారులు, జిల్లా కలెక్టర్ పరిశ్రమ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని, ఇక్కడి రైతులు నష్టపోయిన పరిహారం వెంటనే అందజేసేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.

# పల్స్ పోలియో విజయవంతం



మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి చక్కని స్పందన లభించిందని మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో ఎంపీపీ జాప అరుణాదేవి, ముంద్రాయిలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు మండలంలోని గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 1438 మందిపిల్లగాను 1405 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ అంజలి రెడ్డి తెలిపారు. మండలంలోని రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1418 మంది పిల్లల గాను 1364 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల మందు వేయడం జరిగిందని డాక్టర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు . ఆదివారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో ఎవరైనా పిల్లలు తప్పిపోతే సోమవారం, మంగళవారం సైతం వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. ఇంటింటికి వచ్చే వైద్య సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, స్వామి, జయమ్మ, పద్మా బాయ్, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి తప్పనిసరి రెండు పోలియో చుక్కలు



రాయపోల్ మేజర్ న్యూస్: నేటి పిల్లలే రేపటి భావిభారత పౌరులనీ, 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని, ఆరోగ్యవంతమైన జీవితానికి రెండు చుక్కలు తప్పనిసరనీ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యమై అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. రాయపోల్ మండల కేంద్రంలోని గ్రామ చావిడి వద్ద కమ్యూనిటీ హాల్ వద్ద ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు మాట్లాడుతూ పోలియో మహమ్మారిని సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మొదటిరోజు ఎవరైనా వేయించకుంటే రెండవ రోజు ఏఎన్ఎం , ఆశ వర్కర్ హెల్త్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను అందజేస్తారని తెలిపారు. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు సహకరించి పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బల్ల మహారాజ్ఆ, రోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని జెట్ పంపులు పట్టించుకోని అధికారులు

## -పలుమార్లు రా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన శూన్యం





కొల్చారం సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ పరిపాలన ముగిసిన నాటి నుండి గ్రామాలలో జెట్ పంపులు వినియోగంలో లేవు, చాలా గ్రామాలలో ఇదే పరిస్థితి కొనసాగుతుంది, వచ్చేది వేసవికాలం కాబట్టి జెట్ పంపులు మంచే చేసి ప్రజల దాహార్తి తీర్చాలని ఆయా గ్రామస్తులు కోరుకుంటున్నారు కానీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు స్పెషల్ ఆఫీసర్లు పట్టించుకునే నాథుడే కరువయ్యారు ఇప్పటికైనా ఒక్క నెల గడిస్తే వేసవికాలం వస్తుంది ప్రజల దార్తిని తీర్చాలంటే వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు దాహార్తిని తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,

# తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి

- వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి విజ్ఞప్తి



కోహెడ సూర్య మేజర్ న్యూస్ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా తప్పకుండా పోలియో చుక్కలను వేయించాలని, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి, వింజపెల్లి,తీగలకుంటపల్లి, గ్రామల ఎంపీటీసీలు,కోనే శేఖర్,ధ్యాగటి సురేందర్ పిలుపునిచ్చారు.ఆదివారం రోజున గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామంలోని 5సంవత్సరాల లోపు పిల్లందరికి ఏఎన్ఎం,ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్,పోలియో బూతులలో పల్స్ పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలను వేయించాలని, పోలియో రహిత గ్రామంగా తీర్చిదిద్దలన్నారు.గ్రామంలో పోలియో బూతులను ఏర్పాటు చేయడం జరిగిందని, తమకు దగ్గరగా ఉండే పోలియో కేంద్రంలో పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యము లేకుండా చూడాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చుంచు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి పిల్లి సంపత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సిగిరి రాజమల్లు, బిజెపి నాయకులు ధ్యాగల శేఖర్, ఏఎన్ఎం.బి నీరజ, టి స్వరూప,పంచాయతీ కార్యదర్శి శోభ,ఆశా కార్యకర్తలు:-మిర్జాపురం మమత, ఎర్రవెల్లి లక్ష్మి , యాటేల్లి స్వప్న, ఎన్ శైలజ,పి కవిత, వేల్పుల పుష్ప, రేపోజు లావణ్య,అంగన్వాడీ టీచర్స్ ముప్పిడి దమయంతి, చెప్యాల స్వరూప,యాటేల్లి యాదమ్మ, కొత్తూరి రాణి,డి సునీత, దానబోయిన సమ్మవ్వ,తదితరులు పాల్గొన్నారు.